క్లుప్తంగా

5 శాతం వడ్డీ రాయితీని వినియోగించుకోవాలి



జోనల్ కమిషనర్ ప్రసాదరావు

జగదాంబ : ఆస్తి, నీటి పన్నుపై జీవీఎంసీ అందిస్తున్న 5 శాతం రాయితీని జోన్‌–4 ప్రజలందరూ వినియోగించుకోవాలని జోనల్ కమిషనర్ పీవీవీడీ ప్రసాదరావు అన్నారు. పన్ను రాయితీపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఆటోలు, సెక్రటరీల ద్వారా అవగాహన కల్పిస్తున్నామన్నారు. నాలుగు రోజుల్లో 8 వందల మందికి పైగా రూ. 80 లక్షల వరకు చెల్లించారన్నారు. గత ఏడాది రూ. 18 కోట్లు వసూలయ్యాయన్నారు. ఈ ఏడాది లక్ష్యం రూ. 20 కోట్లుగా అంచనాలు వేస్తున్నామన్నారు.

ఎరుకుమాంబకు జలాభిషేకం



ఎరుకుమాంబ అమ్మవారికి జలాభిషేకం చేస్తున్న ఈవో, భక్తులు

సీతమ్మధార : దొండపర్తిలో వెలసిన ఎరుకుమాంబ అమ్మవారికి బుధవారం భక్తులు జలాభిషేకం చేశారు. ఆలయ ఈవో జి.వి.రమాబాయి ఆధ్వర్యంలో అమ్మవారికి అర్చకులు శ్రీనివాస్ ఉదయం గణపతి పూజ , పంచామృతాభిషేకం, భక్తుల గోత్రనామాలతో పూజలు చేశారు. సాయంత్రం కూడా అమ్మవారికి భక్తులు పసుపు నీటితో జలాభిషేకం చేశారు. అనంతరం అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కృష్ణకిరణ్‌శర్మకు బిరుదు ప్రదానం



కృష్ణకిరణ్‌శర్మకు బిరుదు ప్రదానం చేస్తున్న నిర్వాహకులు

దాబాగార్డెన్స్ : మెలోడి క్రియేటర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాది వేడుకల్లో బుధవారం సంస్థ కార్యాలయంలో సంస్కృత అధ్యాపకుడు, ఆధ్యాత్మిక వైభవానికి కృషి చేస్తున్న డాక్టర్ పూడిపెద్ది కృష్ణకిరణ్ శర్మను వ్యాఖ్యాన సుధాకర బిరుదుతో సత్కరించారు. సాంస్కృతిక రంగ ప్రముఖుడు కొణతాల రాజు చేతుల మీదుగా బిరుదు ప్రదానం చేశారు. సంస్థ అధ్యక్షుడు సీహెచ్‌వీ సత్యనారాయణ సారథ్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మెలోడి క్రియేటర్స్ కార్యదర్శి ఎంవీ రాజశేఖర్, కె. వీరాస్వామి, వి. ప్రభాకర్, ఎంఎస్ మాధవ్, పుండరీకుమార్, డాక్టర్ నిహారిక, సత్యశ్రీ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

సాంప్రదాయ దుస్తుల్లో అలరించిన చిన్నారులు



చిన్నారుల ఉగాది సందడి

దాబాగార్డెన్స్ : స్వామి వివేకానంద స్వచ్ఛంద సంస్థలో బుధవారం నిర్వహించిన ఉగాది సంబరాల్లో చిన్నారులు సాంప్రదాయ దుస్తుల్లో సందడి చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, దక్షిణ నియోజకవర్గ పరిశీలకుడు ద్రోణంరాజు శ్రీవత్సవ్ పాల్గొని చిన్నారులను అభినందించారు. కార్యక్రమంలో వుడా మాజీ చైర్మన్ రవి, సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు, సుజాత, రత్న, రాణి, అచ్యుత, సావిత్రి, కనకమహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



లక్ష్మీనగర్‌లో ప్రచారం చేస్తున్న కనకరెడ్డి



36వ వార్డులో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ మేరీజోన్స్



నాయకులను సత్కరించిన గౌరీశంకర గ్రంథాలయం, హౌస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

చంద్రబాబు కల్లబొల్లి మాటలు నమ్మొద్దు



ప్రచార రథంపై గొల్ల బాబూరావు, బొత్స ఝాన్సీ, వాసుపల్లి, జాన్‌వెస్లీ, కోలా గురువులు, శ్రీవత్సవ్ తదితరులు

33వ వార్డు ఎన్నికల ప్రచారంలో ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ

ప్రచారంలో దూసుకుపోతున్న వాసుపల్లి గణేష్‌కుమార్

కోలాహలంగా వెంకటేశ్వరమెట్టపై ప్రచారం



బల్లిగిరి వేంకటేశ్వరస్వామికి పూజలు చేస్తున్న వాసుపల్లి, ద్రోణంరాజు శ్రీవత్సవ్ తదితరులు

ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న పార్టీ కార్యకర్తలు, అభిమానులు





పులివేషధారులతో కలిసి కార్యకర్తలను ఉత్సాహ పరుస్తున్న వార్డు నేత పచ్చిరిపల్లి రాము

అల్లిపురం : చంద్రబాబు కల్లబొల్లి మాటలు నమ్మొద్దని వైఎస్సార్‌సీపీ విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ అన్నారు. దక్షిణ ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్, రాజ్యసభ సభ్యుడు గొల్ల బాబురావు, ఎన్నికల పరిశీలకుడు ద్రోణంరాజు శ్రీవత్సవ్, పార్టీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు, రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ చైర్మన్ బి.జాన్‌వెస్లీలతో కలిసి ఆమె బుధవారం 33వ వార్డు వెంకటేశ్వరమెట్ట నుంచి ప్రచారాన్ని ప్రారంభించారు. అంతకు ముందు వారు బల్లిగిరి వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం దేవాలయ ప్రధాన ద్వారం వద్ద కొబ్బరికాయలు కొట్టి ప్రచారానికి శ్రీకారం చుట్టారు. వారిని శ్రీ వెంకట గౌరీ శంకర గ్రంథాలయం కార్యవర్గం, వెంకటేశ్వర మెట్ట హౌస్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు శాలువాలు, పూలమాలలతో సత్కరించి మత మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఝాన్సీ మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి వైఎస్సార్‌సీపీతోను సాధ్యమన్నారు. నియోజకవర్గం అభివృద్ధికి ఎమ్మెల్యేగా వాసుపల్లి గణేష్‌కుమార్‌ను, ఎంపీగా తనను గెలిపించాలని కోరారు. జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం అయితేనే అభివృద్ధి, సంక్షేమం కొనసాగుతుందన్నారు. వాసుపల్లి గణేష్‌కుమార్ మాట్లాడుతూ 33వ వార్డులో గల పార్టీ నాయకులంతా కార్పొరేటర్ స్థాయి వ్యక్తులేనన్నారు. వారినంతా ఒక్కతాటిపైకి తీసుకురావటంతో ప్రచార యాత్రకు బ్రహ్మరథం పట్టారన్నారు. ఈ సందర్భంగా పులివేషాలు, తీన్‌మార్ వంటి వాయిద్యాలతో హోరెత్తించారు. జై జగన్, జై వాసుపల్లి, జై ఝాన్సీ అంటూ కార్యకర్తలు నినాదాలు చేశారు. దేవస్థానం, వెంకటేశ్వర మెట్ట స్థానికుల మధ్య గల వివాదాన్ని ఒక కొలిక్కి తీసుకు వచ్చామన్నారు. అన్ని విధాల ప్రొసీడింగ్స్ పూర్తి అయ్యాయన్నారు. దేవస్థానానికి పెదగంట్యాడలో రూ.77.80 కోట్ల విలువ గల 4 ఎకరాల స్థలాన్ని అందిస్తామన్నారు. ఈ సందర్భంగా వార్డు నేతలు నాయకులను గజమాలతో సత్కరించారు. అనంతరం ప్రచారం వెంకటేశ్వర మెట్ట, లీలామహల్ జంక్షన్, సాయిబాబావీధి, నారాయణ వీధి, విద్యోదయ స్కూల్, సౌత్ జైలురోడ్డు, కెప్టెన్ రామారావు జంక్షన్ తదితర ప్రాంతాల్లో జరిగింది. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జి కర్రి నీలకంఠం, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నీలాపు రమణారెడ్డి, పచ్చిరిపల్లి రాము, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బోణి దేవ, వార్డు సీనియర్ నాయకులు బొడ్డేటి ప్రసాద్, పాల శ్రీహరిరెడ్డి, మాదాబత్తుల రమేష్, యల్లంకి చిన్నమ్మలు, కణితి బ్రహ్మం, కొడమంచిలి శ్రీను, పిల్లి శివ తదితరులు పాల్గొన్నారు.

మరింత సంక్షేమానికి జగనన్ననే గెలిపించుకోవాలి



కోటవీధి, కన్వేయర్ బెల్ట్ తదితర ప్రాంతాల్లో ప్రచారం చేస్తున్న అల్లిపల్లి ఎల్లాజీ



39వ వార్డులో ప్రచారం చేస్తున్న కొల్లి సింహాచలం

జగదాంబ : జీవీఎంసీ 35వ వార్డు ఇన్‌చార్జి అలపన కనకరెడ్డి బుధవారం మహిళలతో కలిసి గాజులవీధి, రామకృష్ణా జంక్షన్, కల్లుపాకలు ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. దక్షిణంలో వాసుపల్లి గణేష్‌కుమార్ చేసిన అభివృద్ధి అందరికీ తెలిసిందే అన్నారు. ప్రజాదర్బార్ ద్వారా సమస్యలు పరిష్కరిస్తూ, అనారోగ్యంతో ఉన్న వారిని ఆర్థికంగా కూడా ఆయన ఆదుకుంటున్నారని అన్నారు. ఎంపీగా బొత్స ఝాన్సీలక్ష్మిని, ఎమ్మెల్యేగా వాసుపల్లిని గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

ముమ్మరంగా ప్రచారం..

దాబాగార్డెన్స్ : వైఎస్సార్‌సీపీ విశాఖ పార్లమెంట్ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మి, దక్షిణ అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్‌ని గెలిపించాలంటూ జీవీఎంసీ 36వ వార్డులో ఆ వార్డు కార్పొరేటర్ మాసిపోగు మేరీజోన్స్ రంగిరీజువీధి, గాంధీపేట తదితర ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు అందిస్తున్న సంక్షేమ ఫలాలు వివరిస్తూ ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో వార్డు నాయకుడు మాసిపోగు రాజు స్థానికులు పాల్గొన్నారు.

29వ వార్డులో..

జీవీఎంసీ 29వ వార్డు జిల్లా పరిషత్ ఏరియా, వెంకటేశ్వరనగర్ ప్రాంతాల్లో మండల అధ్యక్షుడు పీతల వాసు ముమ్మరంగా ప్రచారం చేశారు. ఎంపీగా బొత్స ఝాన్సీలక్ష్మిని, ఎమ్మెల్యేగా వాసుపల్లి గణేష్ కుమార్‌ను గెలిపించాలంటూ ఓటు అభ్యర్థించారు. కార్యక్రమంలో నీలాపు లక్ష్మి, కోరాడ సురేష్, బెవర మహేష్, బుల్లెట్ రవి, అడపా శివ, తమ్మినేని శ్రీనివాస్, గుమ్మడి చంద్రమౌళి, ఉరికిటి శివ, జయంతి, కనకల రాజు, డొప్ప సూరి, సూర్యకళ, భారతి, పలువురు వార్డు నాయకులు పాల్గొన్నారు.



29వ వార్డులో ప్రచారం చేస్తున్న పీతల వాసు

39వ వార్డులో..

జీవీఎంసీ 39వ వార్డులో ఆంధ్రప్రదేశ్ మత్స్యకారుల అభివృద్ధి సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపక చైర్మన్ అల్లిపల్లి ఎల్లాజీ బుధవారం సాయంత్రం వార్డు పరిధి కోటవీధి, థామ్సన్‌స్ట్రీట్, పప్పులవీధి, కన్వేయర్ బెల్ట్ తదితర ప్రాంతాల్లో ముమ్మర ప్రచారం చేశారు. కార్యక్రమంలో సంఘం సభ్యులతో పాటు స్థానిక మహిళలు పాల్గొన్నారు.

కొల్లి సింహాచలం ఆధ్వర్యంలో..

జగదాంబ : జీవీఎంసీ 39వ వార్డు ఇన్‌చార్జి కొల్లి సింహాచలం బుధవారం వార్డులోని నల్లవారివీధి, రుద్రవారివీధి, కుర్పా మార్కెట్, రాణిబొమ్మ, వాడ వీధి, గానుగలవీధి ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. ఎంపీగా బొత్స ఝాన్సీలక్ష్మిని, ఎమ్మెల్యేగా వాసుపల్లిని గెలిపించుకుందామన్నారు. వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరికలు



వాసుపల్లి సమక్షంలో పార్టీలో చేరిన టీడీపీ కార్యకర్తలు



పార్టీలో చేరిన వారితో వాసుపల్లి గణేష్‌కుమార్



పార్టీలో చేరిన 36వ వార్డు యువత



పార్టీలో చేరిన 36వ వార్డు జనసేన కార్యకర్తలు



పార్టీలో చేరిన మత్స్యకారులు



పార్టీలో చేరిన డెంకాడ టీం



వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలుపుతున్న సిటీ వైడ్ కృష్ణ, మహేష్‌బాబు ఫ్యాన్స్



వైఎస్సార్‌సీపీలో చేరిన 37వ వార్డు యువకులు

జగదాంబ : జీవీఎంసీ 35వ వార్డుకు చెందిన టీడీపీ, జనసేన నాయకులు ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్ కుమార్ సమక్షంలో వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. బుధవారం వార్డు ఇన్‌చార్జి ఆలపన కనకరెడ్డి ఆధ్వర్యంలో పాత బస్టాండ్, నూనెమిల్లు వీధికి చెందిన వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఎంపీగా బొత్స ఝాన్సీ, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలన్నారు. వి.సుబ్రహ్మణ్యం, గిడ్డా శ్రీను, అలపన బుజ్జి, చిల్లా సీతారాం, లాలం రాము, సురేష్, సూర్యనారాయణ, రాము, జగన్నాథం, కన్నబాబు, అప్పారావు, బింగ రాము, నర్సింగరావు పాల్గొన్నారు.

34వ వార్డులో..

అల్లిపురం : జీవీఎంసీ 34వ వార్డు కార్పొరేటర్ తోట పద్మావతి, పుక్కల అప్పన్న ఆధ్వర్యంలో 50 మంది టీడీపీ కార్యకర్తలు ఆశీలమెట్ట దరి వాసుపల్లి కార్యాలయంలో బుధవారం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో పుక్కళ్ల ప్రసాద్, జి.ఎల్లాజీ, ఎస్.రాజేష్, సీహెచ్ రాజేష్, పి.రాజేశ్వరి, అరుణ, జి.రాజేశ్వరి, పి.సత్యవతి, టి.కుమార్ ఉన్నారు.

34వ వార్డులో..

దాబాగార్డెన్స్: జీవీఎంసీ 34వ వార్డుకి చెందిన పలువురు టీడీపీ కార్యకర్తలు, 37వ వార్డు కార్పొరేటర్ చెన్నా జానకీరామ్ నేతృత్వంలో వార్డు పరిధి పెయిందొరపేటకు చెందిన యువకులు వైఎస్సార్‌సీపీలో చేరారు. హరి, లక్ష్మణ్, కల్యాణ్, అను, ప్రసాద్, అరవింద్, నాని, సచిన్ రాజు పాల్గొన్నారు.

36వ వార్డు నుంచి..

వార్డు సీనియర్ నాయకుడు మాసిపోగు రాజు నేతృత్వంలో 36వ వార్డు నుంచి వంద మంది జనసేన కార్యకర్తలు పార్టీ కండువా కప్పుకున్నారు. పార్టీలో చేరిన వారిలో రెల్లివీధికి చెందిన యువత ఐ. పవన్, బి. బాబూరావు, జయకృష్ణ, తరుణ్, భార్గవ్, యశ్వంత్, రోహిత్, జగ్గు ఉన్నారు. అలాగే ఇదే వార్డుకి చెందిన యువత వాసుపల్లికి మద్దతు తెలిపింది. దళిత నాయకుడు పూడి మధుసూదనరావు, ఐ. భరణి సంయుక్త ఆధ్వర్యంలో పార్టీ కండువా కప్పుకున్నారు. వీరిలో మణి, రోహిత్, సాయి, ప్రవీణ్, కేశవ్, సర్వంత్, వినయ్‌హర్ష ఉన్నారు.

వైఎస్సార్ సీపీలో చేరిన 'డెంకాడ' టీం..

జీవీఎంసీ 37వ వార్డు డెంకాడ వీధికి చెందిన సుమారు 30 మంది స్థానిక మహిళలు డెంకాడ వీధి అధ్యక్షుడు కాకర తిరుమలరావు ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. కాకర కొండమ్మ, రాణి, పైలా ముత్యాలమ్మ, కె. అనిత కుమారి, బచ్చల దేవి చేరిన వారిలో ఉన్నారు.

మత్స్యకారుల చేరిక..

జీవీఎంసీ 39వ వార్డు ఫెర్రీరోడ్డుకి చెందిన వంద మంది స్థానిక మత్స్యకారులు పొట్టి శ్రీరాములు సేవా సంఘం అధ్యక్షుడు దూడ పెంటయ్య, దూడ బంగారి సంయుక్త ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. చింతకాయల సురేష్, దూడ రాజబాబు, ఎర్రయ్య, సీహెచ్ సోమునాయుడు, సీహెచ్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సిటీ వైడ్ కృష్ణ, మహేష్‌బాబు ఫ్యాన్స్ మద్దతు..

దక్షిణ నియోజకవర్గం సిటీవైడ్ కృష్ణ, మహేష్‌బాబు అభిమానులు వాసుపల్లికి మద్దతు తెలిపారు. డొప్ప రమణ, బీసీహెచ్ అప్పారావు, ఎన్. రాంబాబు, శ్రీను, జీఎస్ కుమార్ పాల్గొన్నారు.

సీపీని కలిసిన ఏపీ చాంబర్స్ బృందం



సీపీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న డాక్టర్ సాంబశివరావు

మహారాణిపేట : ఆంధ్రప్రదేశ్ చాంబర్స్ బృందం బుధవారం నగర పోలీసు కమిషనర్ డాక్టర్ ఎ.రవి శంకర్‌తో సమావేశమైంది. సీపీ చొరవతో ఫోకస్డ్ స్ట్రైక్ మేనేజిమెంటు గురించి చర్చించారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించడం ద్వారా ట్రాఫిక్ వలంటీర్లతో ప్రమాదాలను తగ్గించి, విలువైన ప్రాణాలు కాపాడే అవకాశం ఉన్నందున ఏపీ చాంబర్స్ ఈ కొత్త కార్యక్రమానికి మద్దతు ఇవ్వడానికి అంగీకరించింది. ఈ సమావేశంలో చైర్మన్ చిట్టూరి శ్రీనాథ్, వైస్ చైర్మన్ పి.శోభన్ ప్రకాష్, వైస్ చైర్‌పర్సన్ ఎ.లీలారాణి, డాక్టర్ జి.సాంబశివరావు, ఈసీ మెంబర్ సుధీర్ ములగాడ, ఏసీపీ ట్రాఫిక్ రాజీవ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మాతాశిశు మరణాల నివారణకు చర్యలు

మహారాణిపేట : మాతాశిశు మరణాలు సంభవించకుండా చర్యలు తీసుకోవాలని డీఎంహెచ్‌వో డాక్టర్ పి.జగదీశ్వరరావు అన్నారు. బుధవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో మాతృ మరణాలపై సమీక్ష నిర్వహించారు. చెంగల్రావుపేట పట్టణ ఆరోగ్య కేంద్రం, శొంఠ్యాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జ్ఞానాపురం పట్టణ ఆరోగ్య కేంద్రాల పరిధిలో జరిగిన మాతృ మరణాలపై యూపీహెచ్‌సీలు, పీహెచ్‌సీ వైద్యులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ ఇకపై ఇటువంటివి పునరావృతం కారాదన్నారు. గర్భిణుల పేర్లు నమోదు చేసి వారికి వ్యాధి నిరోధక టీకాలివ్వాలన్నారు. హైరిస్క్ గర్భిణులను గుర్తించి వారికి సకాలంలో వైద్యం అందేలా చూడాలన్నారు. వారికి బీపీ, షుగర్, ఈసీజీ పరీక్షలు విధిగా నిర్వహించాలని, గుండె జబ్బులున్న వారిని గుర్తించి వెంటనే రిఫరల్ ఆస్పత్రులకు తరలించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎయిడ్స్, టీబీ నివారణ అధికారి డాక్టర్ పూర్ణేంద్రబాబు, ప్రభుత్వ విక్టోరియా ఆస్పత్రి గైనకాలజిస్టు డాక్టర్ శ్వేత, కేజీహెచ్ జనరల్ మెడిసిన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అనిల్‌కుమార్, ఏనస్థీషియా ప్రొఫెసర్ డాక్టర్ జీవీ గణేష్, పెందుర్తి కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు చెందిన గైనకాలజిస్టు డాక్టర్ బి.రోజారాణి, నోడల్ అధికారి డాక్టర్ బి.ఉమావతి, ఐ.మనోరమ, త్రినాథరావు (108 సేవలు) తదితరులు పాల్గొన్నారు.

గోపాలశాస్త్రి సేవలు స్ఫూర్తిదాయకం

దాబాగార్డెన్స్ : డాక్టర్ సుసర్ల గోపాలశాస్త్రి సేవలు స్ఫూర్తిదాయకమని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. విశాఖతో పాటు ముఖ్య నగరాల్లో చరిత్రకు మారుపేరుగా నిలిచిన కళాభారతి, ప్రేమసమాజం, ఏవీఎన్ కాలేజీ వంటి అపురూప నిర్మాణాలతో పాటు బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపకుడిగా నిలిచారన్నారు. బీఏఐ హాల్లో బుధవారం డాక్టర్ సుసర్ల గోపాలశాస్త్రి శత జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వక్తలు ఎం. వెంకట్రావు, ఆర్. వెంకటేశ్వరరావు, డాక్టర్ ఎస్. విజయకుమార్, చెరువు రామకోటయ్య, కాశీ విశ్వేశ్వరరావు, డాక్టర్ కె. కుమారరాజా మాట్లాడుతూ సామాజిక కార్యక్రమాలతో పాటు 1947 క్విట్ ఇండియా ఉద్యమంలో సైతం మూడు నెలల పాటు జైల్ జీవితాన్ని గుంటూరులో అనుభవించారన్నారు. ఆయన మార్గదర్శకంలో నడిచేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. నూతన కార్యవర్గాన్ని ఎన్నికున్నారు.

ఇంటర్ విద్యార్థులకు అనాలోచిత నిర్ణయాలు తగదు

విశాఖ విద్య: ఇంటర్మీడియెట్‌లో ఎలాంటి ఫలితాలు వచ్చినా విద్యార్థులు ఎటువంటి అనాలోచిత నిర్ణయాలు తీసుకోవద్దని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుడు డాక్టర్ గొండు సీతారాం బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 12న ఇంటర్ ఫలితాలు ప్రకటిస్తున్నట్టు బోర్డు నుంచి సమాచారం ఉందన్నారు. పరీక్షలు, మార్కులు, పాస్, ఫెయిల్ అనే అంశాలు విద్యార్థి దశలో చిన్నమెట్టు మాత్రమేనని పేర్కొన్నారు. పట్టుదల ఉంటే జీవితంలో ఎన్నో సాధించవచ్చని, కానీ కొంతమంది విద్యార్థులు ఆత్మన్యూనతా భావంతో అఘాయిత్యాలకు పాల్పడుతున్నారన్నారు. తల్లిదండ్రులు కూడా విద్యార్థులతో ప్రేమపూర్వకంగా మెలగాలన్నారు.

ఘనంగా సీతారాముల కల్యాణ రాట మహోత్సవం

అల్లిపురం : సీతారాముల కల్యాణరాట మహోత్సవం బుధవారం బంగారుమెట్ట, శ్రీ రామ ఆంధ్ర యువజన సమాజం, గౌరీ సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బుద్ధ భాస్కరరావు, గీత దంపతులు పెళ్లి రాటకు పూజలు చేశారు. అనంతరం పందిరి రాటను నిలిపి ముత్తయిదువులు పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా సమాజం అధ్యక్ష, కార్యదర్శులు భీశెట్టి హనుమంతరావు, బీమరశెట్టి రమేష్ మాట్లాడుతూ ఈ నెల 18వ తేదీన శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కల్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆ రోజు నుంచి తొమ్మిది రోజుల పాటు ఉత్సవాలు కొనసాగుతాయని తెలిపారు. ఈ నెల 13వ తేదీ శనివారం నూతనంగా తయారు చేసిన ఉత్సవ విగ్రహాలకు విశేష పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, బంగారుమెట్ట ప్రజలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఫాసిస్ట్ గూండాల దాడిని ఖండించాలి

దాబాగార్డెన్స్ : నవ జవాన్ భారత్ సభ, దిశ విద్యార్థి సంఘం కార్యకర్తలపై ఫాసిస్ట్ గూండాల దాడిని ఖండించాలని భారత నాస్తిక సమాజం కేంద్ర కమిటీ సభ్యుడు జె. రవి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పెదజాలారిపేట పరిసర ప్రాంతాల్లో ప్రజల హక్కులు, ఫాసిస్ట్ పాలకుల అవినీతిపై అవగాహన కల్పిస్తున్న సందర్భంలో ఈ దాడి జరిగిందని చెప్పారు. ఎన్నికల బాండ్లలో భాగమైన వ్యవస్థీకృత అవినీతి గురించి, ఈవీఎంల ట్యాంపరింగ్ సాధ్యమని వివిధ మాధ్యమాల్లో వస్తున్న వార్తల గురించి వీరు స్థానికులతో మాట్లాడుతుండగా ఈ సంఘటన చోటు చేసుకోవడం బాధాకరమన్నారు. మతోన్మాద, ఫాసిస్ట్ మూకల దాడులు ఖండించి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకుందామని పిలుపునిచ్చారు.